# వర్షకాల వ్యాధులపై ముందస్తు చర్యలేవి?

## దోమకొండ బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో యువకుడు మృతి

దోమకొండ జులై 3 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో బస్సు ఢీకొని యువకుడి మృతి చెందాడు. దోమకొండ ఎస్సై చిందం గణేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన చాకలి బాలు (41) ను మంగళవారం రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో దోమకొండ నుండి, కామారెడ్డి రేపు వస్తున్న ఆర్టీసీ బస్సు యువకుడి పై వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. భార్య లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టగా బస్ డ్రైవర్ యసిన్, బస్ నంబర్ AP 28 Z 5777 ఆర్టీసీ బస్సు మృతి కి కారణమని తెలిపారు.



## ఎంపీటీసీ జెడ్పీటీసీల పదవీకాలం పూర్తి

కామారెడ్డి బ్యూరో జులై 3(వాయిస్ టుడే: ఎంపీటీసీ, జడ్పిటిసిల పదవీకాలం ఐదేళ్లు పూర్తి కావడంతో బుధవారం దోమకొండ మండల పరిషత్ కార్యాలయంలో వారికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్ మాట్లాడారు. ప్రజలు మాపై నమ్మకం ఉంచి గెలిపించి ప్రజా సేవ కు తూడ్పడును అందించిన, అధికారులు, ప్రజలు, పాత్రికేయులు సహకరించిన శ్రేయోభిలాషులకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమకొండ ఎంపీడీవో రమేష్, ఎంపీ ఓ తిరుపతిరెడ్డి, సూపరిండెంట్ యుగేందర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఎంపీపీ శారద, వైస్ ఎంపీపీ బాబు రెడ్డి, మాజీ ఎంపీపీ, ముత్యంపేట ఎంపీటీసీ, ఎంపీటీసీలు ఫిరంగి రాజేశ్వర్, ఆసాని జ్యోతి మల్లారెడ్డి, దోర్నాల లక్ష్మి లక్ష్మణ్, కడారి రమేష్, నిమ్మ శంకర్, కో ఆప్షన్ సభ్యులు షమీ, ఏపీవో రజిని, ఏపీఎం రాజు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గురువెక్కడో మేమూ అక్కడే..

### ఆయన వెళ్లిన పాఠశాలలోనే చేరిన 133 మంది విద్యార్థులు



జన్నారం: ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కొందరు బదిలీపై వెళ్లిపోతుంటే విద్యార్థులు భావోద్వేగానికి గురవుతారు. వారిని చుట్టుముట్టి కన్నీరుమున్నీరుగా విలపిస్తారు. అయితే, బదిలీపై వెళ్లిన ఓ ఉపాధ్యాయుడితోపాటే పదుల సంఖ్యలో విద్యార్థులు పాఠశాల మారిన అరుదైన ఘటన మంచిర్యాల జిల్లాలో చోటుచేసుకుంది. జన్నారం మండలం పొనకల్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా జాజాల శ్రీనివాస్ 2012 జులై 13న చేరారు. అప్పుడు అక్కడ ఐదు తరగతులకు ఇద్దరు ఉపాధ్యాయులు, 32 మంది విద్యార్థులు ఉండేవారు. ఆయన పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడుతూ, ఆటపాటలతో పాఠాలు బోధించడం, ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో విద్యార్థుల సంఖ్య క్రమంగా 250కి చేరింది.ఆయన ఈ నెల 1న ఇదే మండలంలో మూడు కి.మీ. దూరంలోని అక్కపెల్లిగూడ పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ పరిణామాన్ని విద్యార్థులు తట్టుకోలేకపోయారు. తమకెంతో ఇష్టమైన మాస్టారున్న పాఠశాలలోనే చేరతామంటూ పిల్లలు గొడవ చేయడంతో 2, 3 తేదీల్లో ఏకంగా 133 మందిని వారి తల్లిదండ్రులు అక్కపెల్లిగూడ బడిలో చేర్పించారు. దాంతో జూన్ 30న కేవలం 21 మంది విద్యార్థులున్న అక్కపెల్లిగూడ పాఠశాల ఇప్పుడు 154 మందితో కళకళలాడుతోంది. ఈ పాఠశాలలో జాజాల శ్రీనివాస్‌తోపాటు మరో ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారు.

## నేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం



### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టీకరణ

హైదరాబాద్: నేత కార్మికుల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రస్తుత సమస్యలను పరిష్కరిస్తూనే.. కార్మికులకు దీర్ఘకాలిక లబ్ధి చేకూర్చే విధంగా, నిరంతరం ఉపాధి దొరికేటట్లు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నామని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం చేనేత కార్మికుల్ని పట్టించుకోలేదని విమర్శించారు. సచివాలయంలో పద్మశాలి, చేనేత సహకార సంఘాల నాయకులు బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో సమావేశమయ్యారు. ఇందులో చేనేత, జౌళి శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ సమస్యలను సంఘాల నేతలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. "కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వ శాఖలు తప్పనిసరిగా టెస్కో ద్వారా వస్త్రాలను కొనుగోలు చేయాలని ఆదేశాలిచ్చాం. ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా రూ.250 కోట్ల విలువైన ఆర్డర్లు టెస్కోకు వచ్చాయి. తద్వారా నేత కార్మికులకు చేతి నిండా పని లభిస్తుంది. పని చేస్తున్న ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తాం. వీటి ద్వారా ఉత్పత్తి అయ్యే వివిధ రకాల వస్త్రాలకు మార్కెట్‌లో డిమాండ్ కల్పించే విధంగా కార్యాచరణ మొదలుపెట్టాం. నేత రంగానికి సంబంధించిన పాత బకాయిలన్నింటినీ పూర్తిగా చెల్లించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం. దురదృష్టవశాత్తు కొందరు నేతన్నలు, రైతన్నలు మరణిస్తే.. కొన్ని రాజకీయ పార్టీలు అనవసర రాద్ధాంతాలు చేస్తున్నాయి. దయచేసి ఇటువంటి సంఘటనలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం ఇకనైనా ఆపాలి" అని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

### విష జ్వరాల నివారణకు అవగాహన కరువు

### గ్రామలలో పట్టణంలో పరిశుభ్రత వైఫల్యం

### సమన్వయ లోపంతో ప్రభుత్వ శాఖలు




రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ మండలంలో గత ఐదు సంవత్సరాలుగా డెంగ్యూ మల్లేరియ, టైఫాయిడ్, విష జ్వరాలు ప్రళయం ఇంతా కాదు అనేక మరణాలు,సంభవించడంతో ప్రజలు తీవ్రమైన భయాందోళనకు గురయ్యారు. ఇప్పుడు వైద్య ముందస్తుగానే హెచ్చరించింది డెంగ్యూ వైరస్ అనేక రకాలుగా మార్పు చెందింది అని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు

కానీ ప్రస్తుతం రాయికల్ మండలంలో వైద్యశాఖ తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు చర్యల పట్ల పూర్తి నిర్లక్ష్యం వహించడంతో మరింత ప్రజలు వీటి బారిన పడే అవకాశం ఉంది.

#### విష జ్వరాలపై అవగాహన కరువు

ప్రజలలో వర్షకాలంలో వ్యాపించి విష జ్వర లు,వ్యాధులపై ప్రజలకు అవగాహన అంతంత మాత్రంగా ఉంది, వర్షపు తాజా నీటిలో లార్వా తయారయ్యి దాని ద్వార డెంగ్యూ వ్యాధి వస్తుందని, అనేక మందికి తెలియదు ఇలాంటి రోగాల నివారణా కు జనానికి అవగాహన కల్పించాల్సిన వైద్య ఆరోగ్య మరియు పురపాలక మరియు, పంచాయతీరాజ్ శాఖల నిర్లక్ష్యంతో వ్యవహరించడం వలన పట్టణ మరియు గ్రామ పౌరుల ఆరోగ్యానికి ఆటంకంగా మారే అవకాశం ఉంది,

#### పరిశుభ్రత వైఫల్యం

పురపాలక సంఘం మరియు గ్రామపంచాయతీ స్థాయిలో పరిశుభ్రత పూర్తి స్థాయిలో లేదు, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు మురికి కూపంగా తయారయ్యాయి. పురపాలక సంఘం లో అయితే అపరిశుభ్రత అడుగడుగునా కనిపిస్తుంది, శివారు కాలనీలో అయితే మురికి కాలువలు మట్టి దారిలో గుంతలు అనారోగ్య కారకాలుగా కనిపిస్తుంటాయి, అయినా స్పందించే నాథుడే కరువయ్యాడు ప్రతి చిన్న అంశం కూడా వార్తల్లో వస్తే తప్ప స్పందించని స్థాయికి అధికారులు వెళ్లడం అత్యంత శోచనీయం

#### పురపాలక మరియు ఆరోగ్యశాఖ సమన్వయ లోపం

వర్ష కాలం వ్యాధులను నిర్మూలించాలి పురపాలక సంఘం, గ్రామ పంచాయతీ రాజ్ శాఖ మరియు ఆరోగ్య శాఖ కలిసి పని చేయవలసి ఉంటుంది గ్రామ మరియు పట్టణ స్థాయిలో విష జ్వరాల నిర్మూలన శానిటేషన్ పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉన్నది, కానీ ఈ మూడు శాఖల మధ్య సమన్వయ లోపంతో విష జ్వరలు మరింత వ్యాపించే అవకాశం ఉంది అనేక ప్రజా ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది.

#### వేగవంతచర్యలు తీసుకోవాలి

వైద్యశాఖ మరియు పురపాలక గ్రామపంచాయతీ శాఖలో ఒక కమిటీ గా ఏర్పడి విష జ్వరాలు వర్ష కాల వ్యాధుల నిర్మూలన కృషి చేయవలసి ఉంటుంది లేనియెడల మరింత అనారోగ్య ఉపద్రవం వచ్చేస్తుంది, ఇది గ్రహించి గతంలో ఎదుర్కొన్న పరిస్థితులను పూనరువృతం కాకుండ తగు చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



## నూతన బాధ్యతలు చేపట్టిన సీఐ

## శుభాకాంక్షలు తెలిపిన అసోసియేషన్ సభ్యులు

కూకట్ పల్లి, జులై 3(వాయిస్ టుడే) కూకట్ పల్లి పోలీసు స్టేషన్ ఇటీవల నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా భాధ్యత లు స్వీకరించిన కొత్తపల్లి ముత్తు ను బుధవారం రెయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అధ్యక్షులు బండి మధుసూదనరెడ్డి, మరియు సంఘ సభ్యులు రామ్, ప్రమోద్ రెడ్డి, ప్రసాద్, శ్రీపాద్, పూసపాటి దీప్తి లు సీఐ ముత్తును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో అసోసియేషన్ లు, కాలనీ సంక్షేమ సంఘాల వారు పోలీసులకు సహకరించాలని సూచించారు.

# ఎన్నికల వరకే రాజకీయాలు.. అభివృద్ధిలో అందరూ కలిసి పని చేయాలి: మంత్రి పొన్నం

### మండల పరిషత్ కార్యాలయం ముందు జాతీయ చిహ్నాన్ని ఆవిష్కరించిన మంత్రి

### పదవీకాలం ముగిసిన జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపిటిసిలకు ఆత్మీయ సన్మానం



చిగురుమామిడి (వాయిస్ టుడే): మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ చిహ్నం స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండల పరిషత్ అధ్యక్షురాలు కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటిసి గీకురు రవీందర్, వైస్ ఎంపిపి భేతి రాజిరెడ్డి, ఆయా గ్రామాల ఎంపిటిసి లను ఘనంగా సత్కరించారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... చిగురుమామిడి మండల ప్రజా ప్రతినిధులు గడిచిన 5 సంవత్సరాలుగా ప్రభుత్వ సహకారంతో వీలైన సేవ చేశారని, ఉగాది పచ్చడిలాగ కొంత తియ్యగా కొంత చేదుగా ఉండవచ్చనీ, కానీ ఈ 5 సంవత్సరాల కాలంలో మండలాన్ని అభివృద్ధి చేయడానికి అందరూ ఒక కుటుంబం లాగ పనిచేశారన్నారు. నేను ఈ ఆరు నెలల కాలంలో శాసన సభ్యులుగా మీకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటానని, నాకు హుస్నాబాద్ నియోజకవర్గంలో చిగురుమామిడి మండలం అత్యధిక మెజారిటీ ఇచ్చిందన్నారు. చిగురు మామిడి మండలానికి తప్పకుండ ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి ఒకానొక సందర్భంలో కుటుంబ పరిస్థితులను సైతం పక్కనపెట్టి శక్తి వంచన లేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతినిత్యం ప్రజలతో మమేకమయ్యామని, అయినప్పటికీ కొంత అభివృద్ధి జరగాల్సి ఉందని ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి సమావేశంలో కన్నీరు మున్నీరైన నేపథ్యంలో ఆమెకు ధైర్యం చెబుతూ... సోనియా గాంధీ 50 శాతం మహిళలకు రాజకీయాల్లో ప్రాధాన్యత ఇచ్చారంటూ ఆమె నిర్ణయం వల్లే ఈ రోజు అధిక సంఖ్యలో మహిళలు పదవుల్లో ఉన్నారని, అత్తనీ, భర్తను కోల్పోయి 20 ఏళ్ల పాటు పార్టీని నడిపించారని మంత్రి పొన్నం అభిప్రాయపడ్డారు. నేను ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నాయకుడిగా కొట్లాడి విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చానని, ఇప్పుడు మంత్రిగా కూడా విద్యకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజాస్వామ్యం గొప్పది.. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ పోతూ ఉంటే మళ్ళీ అవకాశాలు వస్తూ ఉంటాయన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు తప్ప అభివృద్ధిలో అందరూ కలిసి పని చేయాలన్నారు. నేను ఇక్కడి ఎమ్మెల్యేగా గెలుపొంది, రాష్ట్రమంత్రి అయ్యాను.. మీకు ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురండి. రాజకీయాలకు అతీతంగా మన సమస్యలను పరిష్కారించుకుందామన్నారు. ఇది నియంతృత్వం కాదు.. ప్రజా పాలన... మాది ప్రజా ప్రభుత్వం పార్లమెంట్ లో ఇద్దరి నేతల మధ్య చర్చ జరుగుతుంటే యుద్ధం లాగ జరుగుతుంది. మళ్ళీ సెంట్రల్ హాల్లో కలిసి మాట్లాడుకుంటారని పేర్కొన్నారు. అది ప్రజాస్వామ్యం ఇక్కడ కూడా రాజకీయాలకు అతీతంగా పనిచేద్దాం. విద్యార్థి నాయకుడు నుండి వచ్చాను.. రైతు బిడ్డను.. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చానని విద్య, వైద్యం, వ్యవసాయం పై దృష్టి సారించామని వారం క్రింద జాబ్ మేళా పెడితే 8వేల మంది వచ్చారన్నారు. ఇక్కడ కూడా జాబ్ మేళా పెడతాం హుస్నాబాద్ అంటే మా ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ అనే మీ గౌరవం పెంచుతా అని చెప్పాను చేసి చూపిస్తానన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన మీ బిడ్డగా పోరాడిన గౌరవెల్లి ప్రాజెక్టుకి సంబంధించి మీ ప్రాంతంలో సర్వే జరుగుతుంది. సహకరించండి. వందశాతం ఈ మండలంలో వ్యవసాయానికి నీళ్ళు అందిస్తాం. రోడ్లు, నీళ్ళు ఇలా ఏసమస్య ఉన్న పరిష్కరిస్తాం అన్నారు. ఐదు సంవత్సరాలు విజయవంతంగా ప్రజా సేవలో పాల్గొన్నందుకు ఎంపిపి ఎంపీటీసీ, జడ్పీటిసి లకు అభినందనలు తెలిపుతూ మీరు భవిష్యత్తులో మరిన్ని పదవులుపొందాలని కోరుకుంటూ, పదవి విరమణ పొందిన జడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి గీకురు రవీందర్, ఆర్డీవో రాజేశ్వర్, ఎంపీడీవో మధుసూదన్, తహసిల్దార్ నరేందర్, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.